# ఘనంగా గీతాంజలి పాఠశాల 58 వ వార్షికోత్సవం




- బిహెచ్ఈఎల్ గీతాంజలి పాఠశాల 58వ వార్షిక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ లేడీస్ వెల్ఫేర్ సెంటర్ అధ్యక్షురాలు శాంతి రాజా మాట్లాడుతూ, గడిచిన 58 ఏళ్లుగా కేవలం మహిళా అధ్యాపకుల తో గీతాంజలి పాఠశాల విజయవంతంగా అప్రతిహతంగా కొనసాగుతోంది అని అన్నారు.










**డైలీ రిపోర్ట్ , ఫిబ్రవరి 23 (ప్రదీప్ కొమ్ముగురి ,రామచంద్రపురం ప్రతినిధి)**

బిహెచ్ఈఎల్ గీతాంజలి పాఠశాల 58వ వార్షిక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ లేడీస్ వెల్ఫేర్ సెంటర్ అధ్యక్షురాలు శాంతి రాజా మాట్లాడుతూ, గడిచిన 58 ఏళ్లుగా కేవలం మహిళా అధ్యాపకుల తో గీతాంజలి పాఠశాల విజయవంతంగా అప్రతిహతంగా కొనసాగుతోంది ఆని అన్నారు.. మహిళ శక్తికి గీతాంజలి స్కూల్ ఓ నిర్వచనం గా నిలుస్తుందని ఆమె కొనియాడారు.

విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ ఎంతో అవసరమని మండల విద్యాధికారి రాథోడ్ తెలిపారు !

పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు హసీనా బేగం మాట్లాడుతూ, బిహెచ్ఎల్ గీతాంజలికి 58 ఏళ్ల ఘన చరిత్ర కలిగి ఉందని తెలిపారు. ఇక్కడ చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. పాఠశాలకు ఉన్న పేరు ప్రఖ్యాతలను కాపాడుతూనే విద్యార్థులకు ఉన్నతమైన విద్యాబోధన చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్ సంస్థ అందిస్తున్న సహాయ సహకారాలతో, లేడీస్ వెల్ఫేర్ సెంటర్ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ మెంబర్స్ సహకారంతో పాఠశాలను 58 ఏళ్ల పాటు దిగ్విజయంగా నడుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. అలాగే వచ్చే ఏడాది నుంచి ఆరవ తరగతి క్లాసులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో బి హెచ్ ఈ ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భరిందర్ రాజా,జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రావు,రామచంద్రపురం మండల ఎంఈఓ రాథోడ్ ,ఎస్టేట్ అధికారి సురేన్ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, సహాయ సిబ్బందితోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు